1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ

వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF IRK PEN

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 24 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 24 Februry 2025 PAGES : 8 PRICE : 5/-



అసెంబ్లీ సమావేశాలకు సర్వం సిద్ధం

ప్రతిపక్ష హోదా కోసం వైసీపీ డిమాండ్..

సోమవారం నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం

అయితే ఈ సమావేశాలకు హాజరవుతున్నామని వైసీపీ ప్రకటించడంతో వాతావరణం ఆసక్తికరంగా మారింది.

జగన్‌తో సహా ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి వచ్చి ప్రతిపక్ష హోదాను డిమాండ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

అమరావతి

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు సర్వం సిద్ధమైంది. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. అనంతరం సభ మరుసటి రోజుకు వాయిదా పడుతుంది. సభ వాయిదా పడిన తర్వాత బీఏసీ సమావేశంలో ఎన్ని రోజులపాటు సమావేశాలు నిర్వహించాలి..? ఏ రోజు ఏ అంశంపై చర్చించాలి..? అనే ఎజెండాను ఖరారు చేస్తారు. మొత్తం రెండు లేదా మూడు వారాల - మిగతా3లో

గ్రూప్-2 మెయిన్స్ పరీక్షకు 92 శాతం మంది హాజరు



- గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది
- పరీక్ష వాయిదా వేయాలంటూ కొన్ని రోజులుగా అభ్యర్థుల ఆందోళనలు
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్ల వాయిదా వేయలేమని నిన్న ఏపీపీఎస్సీ స్పష్టీకరణ

అమరావతి

ఏపీలో నేడు గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష నిర్వహించారు. రోస్టర్ విధానంలో మార్పులు చేయాలంటూ అభ్యర్థులు గత కొన్ని రోజులుగా ఆందోళనలు చేపడుతున్నప్పటికీ, ఏపీపీఎస్సీ ఈ పరీక్ష నిర్వహించింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున - మిగతా3లో



బానిస మనస్తత్వాలు

- బానిస మనస్తత్వంతో దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారు
- విదేశీ మద్దతు ఉన్నవాళ్లు మన నమ్మకాలను తప్పుబడుతున్నారు
- కుంభమేళా ఐక్యతా చిహ్నంగా భావితరాలకు స్ఫూర్తినిస్తుంది
- అంతరిక్ష రంగంలో దేశం ఏటా పురోగతి సాధిస్తోంది
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత్ మరింత ముందుకెళ్లాలని
- మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన ప్రధాని.

ప్రజా సేవలో తిరుగులేని నాయకుడు ఎర్రన్నాయుడు

- ప్రజా సేవలో తిరుగులేని నిబద్ధత, నిజాయితీ, ఆత్మీయత కలబోసిన నాయకుడు ఎర్రన్నాయుడు
- మూడు దశాబ్దాలకు మించిన రాజకీయ జీవితంలో మచ్చలేని చరిత్రను సొంతం చేసుకున్నాడు
- సోషల్ మీడియా వేదికగా ఎర్రన్నాయుడితో ఉన్న ఫొటోను షేర్ చేసిన చంద్రబాబు



అమరావతి

ప్రజా సేవలో తిరుగులేని నిబద్ధత, నిజాయితీ, ఆత్మీయత కలబోసిన నాయకుడు ఎర్రన్నాయుడు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు కొనియడారు. మూడు దశాబ్దాలకు మించిన రాజకీయ జీవితంలో మచ్చలేని చరిత్రను సొంతం చేసుకున్నాడని గుర్తుచేశారు. తన ఆత్మీయ నేస్తం ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుందామని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా వేదికగా ఎర్రన్నాయుడితో ఉన్న ఫొటోను చంద్రబాబు షేర్ చేశారు. ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలు మరచిపోని ప్రజా నాయకుడు కింజరాపు ఎర్రన్నాయుడు అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టంచేశారు. ప్రజా సమస్యలపై ఆయన స్పందించే విధానం, అనేక క్లిష్టమైన సమస్యలపై పోరాటం నేటి తరానికి ఆదర్శనీయమని కొనియడారు. రాష్ట్రానికి, తనని నమ్ముకున్న ప్రజలకి న్యాయం చెయ్యాలనే - మిగతా3లో



చవకగా కేన్సర్ మందులు, దేశవ్యాప్తంగా డేకేర్ సెంటర్లు

- బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్ట్ ఇన్‌స్టిట్యూట్‌కు శంకస్థాపన
- కేన్సర్‌తో పోరాడేందుకు ఈ ఏడాది బడ్జెట్‌లో పలు ప్రకటనలు
- కేన్సర్ మందులు చవకగా దొరికేలా చూసేందుకు, మూడేళ్లలో దేశంలోని అన్ని జిల్లాల్లోనే కేన్సర్ డేకేర్ సెంటర్లు తెరిచేందుకు నిర్ణయం

జనసేన శాసన సభా పక్ష సమావేశంలో కీలక నిర్ణయం

సమావేశాల్లో అనుసరించాల్సిన విధి విధానాలు, పార్టీ విధానాలపై చర్చ

అమరావతి

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ శాసనసభా పక్ష సమావేశం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధ్యక్షతన ప్రారంభమైంది. ఆదివారం సాయంత్రం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ సమావేశం మొదలైంది. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన విధి విధానాలు, పార్టీ విధానాలను జనసేన ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగా ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వివరించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వాగతోపన్యాసం- మిగతా3లో





ఆప్ విపక్ష నేతగా మాజీ ముఖ్యమంత్రి అతిషి

- ఈ పదవికి తొలి మహిళగా రికార్డు
- ఆప్ లెజిస్లేటివ్ పార్టీ సభ్యుల సమావేశంలో నిర్ణయం
- పార్టీ క్లిష్ట కాలంలో ఢిల్లీ సీఎంగా ఆమె సేవలందించారు
- ఆరోగ్యకరమైన ప్రతిపక్షంగా ఆప్ తన బాధ్యతలను నెరవేరుస్తుంది
- ప్రజలు ఆప్‌కు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారు
- బలమైన ప్రతిపక్షం ఎలా పనిచేస్తుందో తాము చూపిస్తాం

జనసేన శాసన సభా పక్ష సమావేశంలో కీలక నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి

చేశారు. అనంతరం చట్టసభల్లో తన అనుభవాలను సీనియర్ ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, మండలి బుద్ధ ప్రసాద్‌తోపాటు కందుల దుర్గేష్.. తోటి ఎమ్మెల్యేలతో పంచుకున్నారు.

బడ్జెట్ సమావేశాలు జనవరి 24వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. తొలి రోజు.. గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. అనంతరం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలపనున్నారు. ఇక 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఫిబ్రవరి 28వ తేదీన సభలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పట్టనున్నారు. అసలు అయితే ఈ బడ్జెట్‌ను మార్చి 4వ తేదీన ప్రవేశపెట్టాలని ప్రభుత్వం తొలుత భావించింది కానీ.. అనివార్య కారణాల వల్ల ఈ బడ్జెట్‌ను నాలుగు రోజుల ముందుకు జరిపింది.

మరోవైపు.. ఫిబ్రవరి 22, 23 తేదీల్లో ఎమ్మెల్యేలకు శిక్షణా తరగతులు నిర్వహించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడితోపాటు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు భావించారు. అందుకోసం లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాతోపాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడులను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. అయితే అనివార్య కారణాల వల్ల ఈ కార్యక్రమం సైతం వాయిదా పడింది.

ఈ నేపథ్యంలో సభలో సభ్యులు ఎలా మసులుకోవాలనే అంశంపై పార్టీ సీనియర్లతో.. కొత్తగా ఎన్నికైన జనసేన పార్టీ ఎమ్మెల్యేలకు శిక్షణ ఇస్తున్నారు. మరోవైపు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సోమవారం అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్నారు. ఆయనతోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా సభను తరలి రానున్నారు.

మరోవైపు.. రేపటి నుంచి 47వ శాసన మండలి, 16వ శాసనసభ మూడవ సమావేశ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ



ఏర్పాట్లకు సంబంధించి స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తాతో సమీక్షా నిర్వహించారు. గవర్నర్ ప్రసంగం జరిగే రోజు ఉదయం 9.30 గంటలకు సభ్యులందరూ సభకు హాజరు కావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

బడ్జెట్ సమావేశాలకు ఎమ్మెల్యేలు, అధికారుల వ్యక్తిగత సహాయకులకు పాసులు జారీ చేయడం లేదని స్పష్టం చేశారు. వారికి ఎట్టి పరిస్థితుల్లో ప్రవేశం ఉండదని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రిని కలిసే సందర్శకులు, ప్రతినిధులను శాసనసభ ప్రాంగణంలోకి అనుమతించరని చెప్పారు. అందుకోసం వచ్చే వారు... సీఎంవోలనే భేటీ కావాల్సి ఉంటుందని సూచించారు. శాసనసభ భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని.. అలాగే పోలీసు శాఖకు సహకరించాలని ఈ సందర్భంగా అందరికీ వారు విజ్ఞప్తి చేశారు.

సమావేశాల సమయంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా నిర్మిస్తున్న మీడియా పాయింట్, కొత్తగా నిర్మిస్తున్న క్యాంటీన్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్వయంగా పరిశీలించి ఈ సందర్భంగా స్పీకర్ పలు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, శాసనసభ కార్యదర్శి జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర ఇతర ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ అసెంబ్లీ సమావేశాలకు సర్వం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

పాటు సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈ బడ్జెట్ సమావేశాలకు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహా ఆ పార్టీ ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందే అని పట్టుబట్టే అవకాశాలున్నాయి. . ప్రతిపక్షంలో ఉన్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాసమస్యలపై గొంతువిప్పేది తాము మాత్రమే కాబట్టి.. ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతిపక్ష హోదా కోరుతూ ఇప్పటికే హైకోర్టులో వైసీపీ పిటిషన్ దాఖలు చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని స్పీకర్‌ను హైకోర్టు కోరినా.. ఇప్పటివరకూ తన అభిప్రాయాన్ని చెప్పలేదు.

ఈ క్రమంలో ప్రతిపక్ష హోదాపై మళ్లీ రాజకీయాలు వేడెక్కాయి.. జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం అవమానిస్తోందని ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మండిపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాడేందుకు అసెంబ్లీకి వెళ్ళాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ఎవరికో భయపడి అసెంబ్లీకి వెళ్లడంలేదని.. ప్రజా సమస్యలపై పోరాడేందుకు వెళ్తున్నామన్నారు. జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా.. కూటమి ప్రభుత్వం అవమానిస్తోందని ఆరోపించారు. జగన్‌కు సరైన భద్రత కూడా ఇవ్వడంలేదని.. దీనిపై న్యాయపోరాటం చేస్తామన్నారు వైవీ సుబ్బారెడ్డి..

అసెంబ్లీ ప్రాంగణంలో కట్టుదిట్టంగా నిబంధనలు అమలు

మరోవైపు అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ప్రాంగణంలో



నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. పాసులు ఉన్నవారిని మాత్రమే అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించనున్నారు. మండలి ఛైర్మన్, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంకు మాత్రమే అసెంబ్లీ గేట్ 1 నుంచి అనుమతి ఉంటుంది. గేట్ 2 నుంచి మంత్రులకు మాత్రమే అనుమతి ఇస్తారు. గేట్ 4 నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మాత్రమే అనుమతిస్తూ బులెటిన్ జారీ చేశారు.

మండలి ఛైర్మన్, స్పీకర్, ముఖ్యమంత్రులు వచ్చి వెళ్లే కారిడార్‌లోకి ఇతరులెవరికీ అనుమతి లేదని స్పష్టం చేశారు. మంత్రులు, సభ్యుల వ్యక్తిగత సహాయకులను అవసరం మేరకు మాత్రమే అనుమతిస్తామని.. ఇతరులకు అనుమతి లేదన్నారు. శాసనసభ పరిసరాల్లో సమావేశాలు, ప్రదర్శనలు, ధర్నాలు, బైఠాయింపులు పూర్తిగా నిషేధించారు. అయితే ఇదంతా జగన్ వస్తున్నందుకే అంటూ వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు.

రూ.3 లక్షల కోట్లతో.. బడ్జెట్

విజయవాడ : ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈనెల 24న ప్రారంభం కానున్నాయి. 28వ తేదీన ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే. ఏపీ అభివృద్ధిలో ఈ బడ్జెట్ కీలక పాత్ర పోషిస్తుందని నేతలు చెబుతున్నారురాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నెల 28న చట్ట సభలకు బడ్జెట్‌ను సమర్పించనున్నారు. పయ్యావుల కేశవ్ శాసనసభలో బడ్జెట్ ప్రవేశపడతారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రవేశపెట్టే తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే కావడంతో.. ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఉభయ సభల సమావేశం ప్రారంభం సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తారు. ఈనెల 25న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉండనుంది.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు, మేనిఫెస్టోలో చెప్పిన పథకాల అమలు కోసం ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించనున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం వనరుల సమీకరణపై ఆర్థిక శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టిపెట్టారు. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అధికారులతో రెండు మూడుసార్లు సమావేశమయ్యారు.చంద్రబాబుతో సమావేశం తర్వాత.. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్.. అన్ని శాఖల మంత్రులు, కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించారు. ఆయా శాఖల ప్రతిపాదనలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఆయా శాఖల కార్యదర్శులు ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు సమర్పించారు. ముఖ్యంగా జలవనరుల శాఖ, సాంఘీక సంక్షేమ శాఖ, విద్య, వైద్య శాఖలకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇటు కేంద్ర ప్రాయోజిత పథకాలను ఎక్కువగా వినియోగించుకునేందుకు అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. అటు కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువ నిధులు రాబట్టేలా ప్లాన్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ.. నిధులు



సమీకరించుకోవాలి ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా విద్య, వైద్య శాఖ ద్వారా కేంద్రం నుంచి ఎక్కువ నిధులు పొందవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను.. కొత్త ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నూతన ఇసుక విధానాన్ని అమలు చేసింది. దీంతో ఆదాయం తగ్గింది. పోలవరం, అమరావతి వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం సాయం చేస్తోంది. ఇది కొంతమేర ఊరటనిస్తోంది. అయితే.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రత్యేక సాయం చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రాన్ని కోరుతున్నారు.గత ప్రభుత్వం భవిష్యత్తు ఆదాయాలను కూడా తాకట్టు పెట్టిందని.. ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని కూటమి నేతలు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2.94 లక్షల కోట్లతో నవంబర్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇప్పుడు రూ.3 లక్షల కోట్లు దాటే అవకాశం ఉందని తెలుస్తోంది.

సరే.. ఇవన్నీ పక్కనపెడితే బడ్జెట్ పై ఇప్పటికే అధికారులు కసరత్తులు చేశారు. ప్రాధాన్యత రంగాలకు కేటాయింపులపై చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా అధికారులతో సమావేశమై ఏ ఏ శాఖలకు నిధులు కేటాయింపులు జరపాలో అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈసారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 - 25 సంవత్సరానికి 2.95 లక్షల కోట్లతో బడ్జెట్ అంచనాలను రూపొందించి గత శాసనసభలో ప్రవేశపెట్టింది. ఇందులో రెవెన్యూ వ్యయంగా 2,35,916 కోట్లు, మూలధన వ్యయంగా 32,712 కోట్ల రూపాయలుగా చూపించింది. ప్రభుత్వం మారింది. ఇప్పుడు ఈ ప్రభుత్వం మూడు లక్షల కోట్లకు పైగానే బడ్జెట్ ను శాసనసభలో ప్రవేశపెట్టే అవకాశముంది... అయితే గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలకు నిధుల కేటాయింపుపైనే ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వరసగా మూడు నెలలకు మూడు హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధమయింది. మార్చి నెలలో మహిళలకు బస్సు ప్రయాణం, ఏప్రిల్ నెలలో రైతులకు అన్నదాత సుఖీభవ, మే నెలలో తల్లికి వందనం కార్యక్రమాలను అమలు చేయాలని ఇప్పటికే చంద్రబాబు నిర్ణయించారు. ఈ మూడు పథకాలకు సంబంధించి దాదాపు పదిహేను నుంచి ఇరవై వేల కోట్ల నిధులు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. అయితే ఈ పథకాలకు సంబంధించి ఇంత వరకూ విధివిధానాలను ఖరారు చేయకపోవడంతో పాటు నిధులు ఎంత కేటాయిస్తారన్న దానిపై కూడా చర్చ జరుగుతుంది. మరొక వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్రీమ్ ప్రాజెక్ట్ అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కూడా నిధులు కేటాయించాలి. కేవలం పోలవరానికి మాత్రమే కాకుండా బనకచర్లకు కూడా నిధులు కేటాయించాల్సి ఉంటుంది. బనకచర్ల ను చంద్రబాబు గేమ్ ఛేంజర్ గా అభివర్ణిస్తుండటంతో దానికి నిధులు కేటాయించే అవకాశాలున్నాయని చెబుతున్నారు. మరొక వైపు సంక్షేమ పథకాలకు కూడా పెద్దయెత్తున నిధులు కేటాయించాల్సి ఉంటుంది. బడ్జెట్ లో కేటాయింపులను బట్టే అవి అమలవుతాయా? లేదా? అన్న దానిపై స్పష్టత వచ్చే అవకాశముంది. అందుకే మార్చి 3వ తేదీన ప్రవేశ పెట్టే బడ్జెట్ కోసం రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి కూటమి ప్రభుత్వం ఏంచేస్తుందన్నది చూడాలి.

ప్రజా సేవలో తిరుగులేని నాయకుడు ఎర్రన్నాయుడు

-మొదటిపేజీ తరువాయి

బలమైన సంకల్పం ఉంటే భాష అసలు సమస్యే కాదంటూ దిల్లీ రాజకీయాల్లో ఎర్రన్న చెరగని ముద్ర వేసారని గుర్తు చేసుకున్నారు. ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన ఉత్తరాంధ్ర ముద్దు బిడ్డ కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.

సొంత గ్రామంలో..

శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో దివంగత మాజీ కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు 68వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఎర్రన్నాయుడు భార్య విజయమ్మతో కలసి ఆయన కుమారుడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎర్రన్న సోదరుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, ఇతర కుటుంబ సభ్యులు, జిల్లా లోని పార్టీ ముఖ్య నేతలు ఎర్రన్నాయుడు ఘాట్ వద్ద నివాళులు అర్పించారు.

గ్రూప్-2 మెయిన్స్ పరీక్షకు 92 శాతం మంది హాజరు

-మొదటిపేజీ తరువాయి

ఈ దశలో పరీక్ష వాయిదా వేయలేమని నిన్ననే స్పష్టం చేసింది. గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలిపింది. ఆదివారం నిర్వహించిన గ్రూప్-2 మెయిన్స్ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 92,250 మంది అభ్యర్థుల్లో 86,459 మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోగా.. వారిలో 92శాతం మంది హాజరయ్యారని అధికారులు వెల్లడించారు.

గ్రూప్-2 ప్రధాన పరీక్షను వాయిదా వేయాలని కూటమి ప్రభుత్వం సూచించినా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాత్రం యథావిధిగా పరీక్ష నిర్వహించింది. పరీక్ష నిర్వహణ అభ్యర్థులకు శ్రేయస్కరం కాదని, హైకోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాల్సినందున వాయిదా వేయాలని ఏపీపీఎస్సీ కార్యదర్శికి సాధారణ పరిపాలన శాఖ లేఖ రాసింది. పరీక్ష రాసే అభ్యర్థులు డిగ్రీ పూర్తిచేసిన వారని, వాయిదా వేస్తే అది శాసనమండలి ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని ఏపీపీఎస్సీ కార్యదర్శి శనివారం సాయంత్రం ప్రభుత్వానికి లేఖరాశారు. శాసనమండలి ఎన్నికలు నిర్వహించే కేంద్ర ఎన్నికల సంఘం పరిధిలోనే ఏపీపీఎస్సీ ఉన్న విషయాన్ని అందులో గుర్తుచేశారు. వాయిదా నిర్ణయం డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులను ప్రభావితం చేస్తుందన్న విషయాన్ని అందులో పేర్కొన్నారు. ఈ క్రమంలో పరీక్ష నిర్వహణపై శనివారం రోజంతా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. చివరి వరకు వాయిదా పడుతుందన్న ఆశతో ఉన్నవారు.. దూరప్రాంతాల్లో ఉన్న పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు ఇబ్బంది పడ్డారు.

సైలెంట్‌గా జిల్లా టూర్లలలో జగన్

గుంటూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు దాటిపోయింది కానీ ప్రతిపక్ష నేతగా జగన్ తన మార్క్ చూపించడంలో విఫలమయ్యారు. ప్రధాన ప్రతిపక్ష హోదా ఆయనకు లేనప్పటికీ ఏపీలో ఉన్న ఏకైక ప్రతిపక్ష నేత మాత్రం ఆయనే. దానికి తగ్గట్లుగా పోరుబాట ఎంచుకుంటారని.. అనుకున్నారు కానీ ఆయన నింపాదిగా ఉన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగే వరకూ వేచి చూడాలని అనుకున్నారు. అందుకే కార్యకర్తలను పరామర్శించేందుకు ఆయన జిల్లాల టూర్ పెట్టుకున్నారు. కానీ దాని గురించి ఇప్పుడు మాట్లాడటం లేదు. కానీ ప్రజా సమస్యలపై మాత్రం మెల్లగా పర్యటనలు ప్రారంభించాలని డిసైడయ్యారు. జగన్ రెండు రోజుల కిందట బెంగళూరు నుంచి వచ్చారు. రాగానే విజయవాడలో వంశీ ని జైలులో పరామర్శించారు. అక్కడ ఓ పాప ఆయన కోసం ఏడవడం.. ఆ పాపతో సెల్ఫీ దిగడం వంటి కార్యక్రమాలతో జగన్ మళ్లీ తన రాజకీయం ప్రారంభించారని వైసీపీ నేతలు అర్థం చేసుకుననారు. వెంటనే గుంటూరులో మిర్చి రైతుల పరామర్శకు అని వెళ్లారు. ఎన్నికల కోడ్ ఉన్నా సరే లెక్క చేయలేదు. అనుమతి లేని పర్యటనకు పోలీసులు కూడాపెద్దగా బందోబస్తు ఏర్పాటు చేయలేదు. ఆక్కడ ఆవేశంగా చంద్రబాబుపై విమర్శలు చేశారు. మిర్చి కోరు కారణంగా ఇబ్బంది పడినప్పటికీ కొంత మంది రైతులతో మాట్లాడి వెళ్లారు. అక్కడ కూడా జగన్ మార్క్ కనిపించింది. జగన ఇటీవలి కాలంలో ఎక్కువగా బెంగళూరులోనే ఉంటున్నారు. వారానికి మూడు లేదా నాలుగు రోజులు తాడేపల్లిలో ఉంటున్నారు. దానికి సంబంధించి ఆయన కారణాలు ఆయనకు ఉండవచ్చు కానీ ఏపీకి వచ్చిన రోజుల్లో తాడేపల్లిలో పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించేవారు. అయితే ఇక నుంచి ఓ జిల్లా పర్యటనకు వెళ్లాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ప్రజాసమస్యలను తీసుకుని ఆ సమస్య పరిశీలనకు జగన్ ప్రజల్లోకి వెళ్లాలని అనుకుంటున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. తన ప్లాన ను బయట పెట్టలేదు కానీ అన్ ప్లాన్డ్ గానే ఆయన ప్రజల్లోకి వెళ్తే మంచి స్పందన వస్తుందని కొత్తగా వ్యూహకర్తలు ప్లాన్ రెడీ చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. అసెంబ్లీకి హాజరయ్యేందుకు సిద్ధంగా లేరు. ప్రతిపక్ష నేత హోదా ఇచ్చి చంద్రబాబుతో సమానంగా మాట్లాడే అవకాశం ఇస్తేనే వస్తానని ఆయనంటున్నారు కాబట్టి హాజరయ్యే అవకాశం లేదు. అయితే అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు ఆయన సైలెంట్ గా ఉండే అవకాశం లేదు. ఏదో ఓ రాజకీయ కార్యక్రమం పెట్టుకుంటారు. గతంలో ఆయన మాక్ అసెంబ్లీ నిర్వహించాలని అనుకున్నారు. కానీ నిర్వహించలేదు. ఈ సారి జనాల్లోకి వెళ్లాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అసెంబ్లీకి ఎందుకు వెళ్లలేదో తన వాదన వినిపిస్తూ.. అక్కడి నుంచి ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తానని ఆయన వ్యూహాన్ని ఖరారు చేసుకునే అవకాశం ఉంది.

అర్థరూపాయికి టమోటా

కర్నూలు : టమాటా ధరలు రోజురోజుకూ పతనం అవుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా కిలో రెండు రూపాయలకు కూడా మార్కెట్ లో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయడం లేదు. మొన్నటి వరకూ కిలో సలభై నుంచి యాభై వరకూ బయట మార్కెట్ లో పలికిన టమాటా ధర నేడు పది రూపాయలకు పడిపోయింది. టమాటా తినే వినియోగదారులకు ఇది లాభదాయకమే అయినప్పటికీ, దానిని పండించే రైతులు మాత్రం తీవ్రంగా నష్టపోతున్నారు. పత్తికొండ, మదనపల్లి మార్కెట్ లో కిలో టమాటా ధర అర్థ రూపాయికి కూడా కొనేవారు లేరు. దీంతో టమాటా పండించిన రైతులు కనీసం తాము పండించిన దానికి పెట్టుబడి రాకపోవడంతో మార్కెట్ బయట పారేసి వెళుతున్నారు. మరికొందరు రైతులు మాత్రం పొలాల్లోనే పశువుల మేతగా టమాటాను వదిలేస్తున్నారు. టమాటా కోయడానికి రైతులు కూలీలకు చెల్లించాల్సిన మొత్తం కూడా రాదని తెలియడంతో దానిని కోయడం అనవసరమని పొలాల్లోనే వదిలేస్తున్నారు. పశువులకు మేతగా తీసుకెళ్లవచ్చని కొన్ని చోట్ల పశువుల కాపర్లకు రైతులు చెబుతున్నారు. దీంతో టమాటా ధరలు ఇప్పట్లో పెరిగే అవకాశం లేదని తెలిసి రైతులు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా నవంబరు మాసం నుంచి టమాటా దిగుబడులు ఎక్కువగా వస్తుంటాయి. ఇతర రాష్ట్రాల నుంచి కూడా దిగుమతి అవుతుంటాయి. అందుకే కావాల్సిన దానికన్నా ఎక్కువ టమాటా మార్కెట్ లోకి వస్తుంది. దీని వల్ల ధరలు పడిపోతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. టమాటా ధరల రైతులు ఆందోళన వ్యక్తం చేయడంతో ఏపీ ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. టమాటాకు గిట్టుబాటు ధర కల్పించేందుకు వ్యవసాయశాఖ చర్యలను ప్రారంభించింది. అనంతపురం, కర్నూలు, విజయనగరం జిల్లాల్లో ప్రభుత్వం టమాటా కోనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. ఇప్పటివరకు రైతుల నుంచి కిలో ఎనిమిది రూపాయల చొప్పున వెయ్యి క్వింటాళ్ల టమాటా కొనుగోలు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. విజయవాడ, విశాఖ, రాజమండ్రి, గుంటూరు రైతుబజార్లలో టమాటా విక్రయాలు చేపట్టారు. నాఫెడ్, ఏసీసీఎఫ్ ద్వారా ఆపరేషనల్ ఖర్చులు భరించేలా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. కిలో టమాటాపై పది రూపాయల నుంచి పదిహేను రూపాయల గిట్టుబాటు ధర అందేలా ఏపీ వ్యవసాయశాఖ చర్యలు ప్రారంభించింది. కానీ ఇప్పటికీ రైతులు తమకు గిట్టుబాటు ధర లభించడం లేదని చెబుతున్నారు. తమిళనాడు, తెలంగాణ, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో విక్రయించేలా కేంద్రంతో చర్చలు ప్రారంభించింది.

ఈ వార్త వెలుగు ePaper
www.shanmukhavelugu.com
3 | 24.02.25 సోమవారం



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

మాలో రౌడీలు ఎవ్వరూ లేరు

ఎన్నికల కోడ్ ఉన్నా జగన్ రాజకీయాలు చేశారు

సాగర్ జలాల ద్వారా చివరి భూముల వరకు నీరు అందిస్తాం

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

4

(ఎపిసోడ్-2)

ఆ దోపిడీకి అడ్డు కట్ట ఏదీ ?

రిజిస్టర్ కార్యాలయం వద్ద అదనపు వసూళ్లు

ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్న ప్రజానీకం


కార్యాలయం వద్ద నోటీసు బోర్డులు సరే మరి బై నంబర్లతో జరుగుతున్న రిజిస్ట్రేషన్ల సంగతేమిటి..?

రైటర్లు, వెండర్లు లేకుండా నేరుగా రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించలేరా

భూముల కొనుగోలుదారుల, అమ్మకందారులకంటే రైటర్లకే అధిక ప్రాధాన్యత



రైటర్లే రింగ్ మాస్టర్లు...!



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 23)

ఇటీవల కాలంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద రిజిస్ట్రేషన్ చట్టం గురించి ఏర్పాటు చేసిన నిబంధనలు, బోర్డులు చర్చనీయాంశనీయంగా మారాయి. కార్యాలయం ప్రాంగణంలో రెండు బోర్డులు ఏర్పాటు చేయడం అభినందనీయమే కానీ రిజిస్ట్రేషన్ చేసే అమ్మకం దారులు, కొనుగోలుదారుల వద్ద నుండి అసలు కొసరు అన్నట్లుగా అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న తీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల మేరకే రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లించండి . అదనంగా వసూలు చేస్తే అధికారులకు ఫిర్యాదు చేయండి అంటూ బోర్డులు ఎందుకు ఏర్పాటు చేయరంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎవరైనా కుంట స్థలం కొన్నా,ఎకరం పొలం కొన్నా రిజిస్ట్రేషన్ ఫీజు కంటే అదనంగా అంటే అదనంగా రైటర్లకు అందజేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో జరిగిన 58/1 సర్వే నెంబర్ రిజిస్ట్రేషన్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరిగి ఏకంగా మండల మెజిస్ట్రేట్,ఓవీఆర్ఓ,ఓ సర్వేయర్ సస్పెండ్ అయ్యారు. అలాగే యర్ర గొండపాలెం, త్రిపు రాంతకం, పుల్లలచెరువు మండలాల్లో జరిగిన అనేక రిజిస్ట్రేషన్ల సంగతి బయటికి పొక్కడం జరుగుతూనే ఉంది.

రిజిస్ట్రేషన్ ఫీజులే చెల్లించండి..అదనపు రుసుములు వద్దు....

రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధిలోని మూడు మండలాల ప్రజలు తమ భూముల ,పొలాల రిజిస్ట్రేషన్ల సమయంలో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా న్యాయ బద్దంగా రిజిస్ట్రేషన్ ఫీజులనే చెల్లించాలంటూ ప్రకటన ఎందుకు చేయరు..? నోటీసు బోర్డులు ఎందుకు పెట్టరు. అసలు కార్యాలయంలో స్టాంప్ రైటర్ల **పెత్తనం దేనికి అనేది అర్థం కాని ప్రశ్న.**

అవినీతికి అంతం లేదా..?

సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతికి అంతం లేదా ఎంతమంది అర్దికంగా నష్టపోవాలంటూ విమర్శలు వినపడుతున్నాయి. ఏ అధికారి వచ్చిన తమదైన రీతిలో వసూళ్ళ పర్వానికి తెరలేపడం అనావాయితీగా మారింది. గతంలో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగిన అవినీతి వల్ల ఒక హత్య జరగడం, ఒకడు ఏకంగా ఊరినే తాకట్టు పెట్టడం, బ్యాంకులో రుణం తీసుకున్న పోలాలను సైతం రిజిస్టర్ చేయడం, నిబంధనలకు వృతిరేకం ఉన్న భూములకు పక్కా భూముల నెంబర్లతో బై నెంబర్లు వేసి రిజిస్ట్రేషన్ చేయడం మచ్చుతునకలు. మరి ఇటువంటి చర్యలకు పాల్పడిన అధికారులకు నిబంధనలు ,సెక్షన్లు వర్తించవా,జైలు శిక్షలు లేవా అంటు ప్రజా సంఘాలు విమర్శిస్తున్నాయి.

ఫిర్యాదుల బాక్సు ఏర్పాటు చేయాలి..

సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద ఎవరైన భూముల, స్థలాల కొనుగోలు సమయంలో, రిజిస్ట్రేషన్ జరిగే క్రమంలో ప్రభుత్వం సూచించిన ప్రకారమే నగదులు చెల్లించాలని, ఎవరైనా అదనపు వసూళ్ళకు పాల్పడితే అధికారులకు ఫిర్యాదు చేయాలనే ఫిర్యాదుల బాక్సును కార్యాలయం వద్ద ఏర్పాటు చేయాలనేది ప్రజాభిప్రాయం.

గ్రూప్ 2 మెయిన్స్ రాత పరీక్ష కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

బందోబస్తు విధులు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు

మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ వంటి చర్యలకు అభ్యర్థులు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు

స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

4





పొదిలి నిర్మ మహేశ్వరస్వామి కోనేరులో

తెప్పోత్సవానికి శ్రీకారం

ఎమ్మెల్యే కందుల సూచనతో వేగం పుంజుకున్న కొనేరు పనులు

పొదిలిలో తొలిసారి తెప్పోత్సవం, దాతలు సిద్ధం

శాశ్వతంగా స్వామి వారికి తెప్పోత్సవం నిర్వహించేందుకు ప్రణాళిక

మార్కాపురం నుంచి నిపుణులతో పర్యవేక్షణ

బ్రహ్మోత్సవాలలో అదనపు సేవ

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 23)

పొదిలి నిర్మమహేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ ఏడాది మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచన మేరకు స్థానిక వాసవి కాంప్లెక్స్ నందు ఉన్న కొనేటిలో స్వామివారికి తెప్పోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు ఆలయ ఈఓ సర్రా నారాయణరెడ్డి, శివాలయం సేవకులు ఒగ్గు వెంకట రామయ్య తెలిపారు. పొదిలిలో తొలి సారి స్వామి వారికి తెప్పోత్సవం నిర్వహించనున్నామని శాశ్వతంగా బ్రహ్మోత్సవాలలో ప్రత్యేకంగా ఉభయం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దాతలు సిద్ధంగా ఉన్నారని కొనేటిని నీటితో నింపి తెప్పోత్సవ సాధ్యాసాధ్యాలను మార్కాపురం నుంచి ప్రత్యేకంగా వచ్చిన బృందం పరిశీలించిందన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన కమిటి చైర్మన్ ఆధ్వర్యంలో ఆలయం మరింత పురోభివృద్ధి సోచుకోవాలని ఆయన ఆకాంక్షించారు. స్వామివారికి తొలిసారిగా తెప్పోత్సవం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని పొదిలిలో ఇటువంటి కార్యక్రమం రూపుదాల్చుకోవడం శుభపరిణామం అని భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



ఇంటర్ పరీక్షల నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్యం వహించరాదు

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 23)

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ విధులలో ఎంత మాత్రమూ అలసత్వము, నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ పరీక్షల విధులలో పాల్గొనే చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు, కస్టోడియన్లు, అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లు, స్క్వాడ్ సభ్యులకు ఆదివారం ఒంగోలులోని ఏ.కె.వి.కే. డిగ్రీ కాలేజీలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఆయా కేంద్రాలలో పరీక్షల నిర్వహణలో మీదే కీలక పాత్ర అన్నారు. పరీక్ష కేంద్రంపై చీఫ్ సూపరింటెండెంట్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించాలని చెప్పారు. ప్రతి సంవత్సరము చేస్తున్న డ్యూటీయేకదా అని తేలికగా తీసుకునే ఆలోచనా ధోరణి ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని చెప్పారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు వేటినీ అనుమతించరాదని స్పష్టం చేశారు. తనిఖీలు, పరీక్షల నిర్వహణలో పకడ్బందీగా ఉండాలని, అలాగని విద్యార్థులు ఒత్తిడికి గురయ్యేలా వారి పట్ల అనుచితంగా వ్యవహరించరాదని చెప్పారు. తమ కేంద్రాల్లో పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాల్సిన బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్లదే అని స్పష్టం చేశారు. సమస్యాత్మక పరీక్ష కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించి జిల్లా యంత్రాంగానికి అప్రతిష్ట తీసుకువస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు. పరీక్షల నిర్వహణకు సమయం ఉన్నందున ఆయా పరీక్ష కేంద్రాలపై అవగాహన కోసం ముందుగానే వెళ్లి పరిశీలించాలని అందరికీ దిశానిర్దేశం చేశారు. హాల్ టికెట్ల పైన విద్యార్థులు చదువుతున్న (తరువాయి 4లో...)



గ్రూప్ 2 మెయిన్స్ రాత పరీక్ష కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 23)

ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న గ్రూప్-2 మెయిన్స్ రాత పరీక్షా సజావుగా సాగేందుకు జిల్లాలో పేస్ కాలేజీ 2, రైజ్ కాలేజీ 2, క్విజ్ కాలేజీ 1, హర్షిణి డిగ్రీ, పీజీ కాలేజీ 1, నాగార్జున డిగ్రీ కాలేజీ 1 మొత్తం 7 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 4,544 మంది అభ్యర్థులు ఈ మెయిన్స్ పరీక్షకు హాజరుకానున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ రాత పరీక్ష నిర్వహించే కేంద్రాలు నాగార్జున డిగ్రీ కాలేజీ, క్విజ్ కాలేజ్, రైజ్ కాలేజీ సెంటర్స్ పరీక్షా కేంద్రలను జిల్లా ఎస్పీ సందర్శించి, అక్కడి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు, డిజిటల్ వాచ్లు, బ్లూ టూత్, కాలిక్యులేటర్లు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెట్సును అనుమతించరాదని, పరీక్ష రాసేందుకు వచ్చిన ప్రతి ఒక్క అభ్యర్థిని పూర్తిగా తనిఖీ (ఫ్రిస్కింగ్) చేసిన తర్వాతే పరీక్ష హాల్లోకి అనుమతించాలని సిబ్బందికి సూచించారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని పరీక్ష నిర్వహక అధికారులకు ఎస్పీ తెలియజేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా సమర్థవంతంగా నిర్వహించడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వెలుపల 144 సెక్షన్ అమలులో ఉందని, ఈ పరీక్షలు ముగిశాక ఆ పత్రాలు పటిష్ట భద్రతా నడుమ స్ట్రాంగు రూంలకు తరలించడం జరిగిందని, పరీక్షా కేంద్రాల పరిసరాలలో జిరాక్స్ సెంటర్లు ముందుగానే మూయించామని, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్లో పోలీస్ హెల్ప్ డెస్క్ లను కూడా ఏర్పాటు చేయటం జరిగిందని, అత్యవసర సమయంలో అభ్యర్థుల కోసం ప్రత్యేక పోలీస్ వాహనాలను రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యర్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని, పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేలా పోలీస్ శాఖ తరపు నుంచి అన్ని చర్యలు తీసుకున్నామని తెలియచేసినారు. పరీక్షా కేంద్రాల వద్ద డ్రోన్ ద్వారా కూడా భద్రతను పర్యవేక్షిస్తున్నామని, ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఉన్నట్లు తెలిస్తే వెంటనే అదుపులోకి తీసుకొని విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, తాలూకా సిఐ అజయ్ బాబు, ఒంగోలు రూరల్ సీఐ యన్. శ్రీకాంత్ బాబు, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఎస్సైలు ఉన్నారు.





25 నుంచి 27వ తేదీ వరకు రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 23)

మహాశివరాత్రి సందర్భంగా జనసేన పార్టీ నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలు, మహాశివరాత్రి రోజు జబర్దస్త్ నటులు ధీ జోడి విన్నర్స్ నటీ, నటులతో జరుగు కార్యక్రమాలు పొదిలి శివాలయం దగ్గర ఉన్న ఆర్టీసీ ప్రాంగణంలో నిర్వహించబడుతున్నవి. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కబాడీ పోటీలకు ఆట స్థలాన్ని శ్రావణి యూత్ ఫోర్స్, జనసైనికులు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు, ఆవుల పాపారావు, ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చెరుకూరి పుల్లయ్య, సింగంశెట్టి శివ, పయ్యావుల గురవయ్య, పాతాళపు కిషోర్, పాశం కొండయ్య, సిరిగిరి కళ్యాణ్, గుద్దేటి కాలయ్య, జూలేరు బూసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మానవత స్వచ్ఛంద సేవ సంస్థకు రూ.25 వేలు విరాళం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 23)

మానవత స్వచ్ఛంద సేవ సంస్థ నెలవారీ సమీక్షా సమావేశం ఆదివారం కె యలమందారెడ్డి అధ్యక్షతన శ్రీ వాసవి షాపింగ్ కాంప్లెక్స్లోని మానవతా స్వచ్ఛంద సేవా కార్యాలయం వద్ద నిర్వహించారు. మొదట సభ్యులు హాజరుతో అల్పాహారం సేవించిన అనంతరం సభ్యులందరితో మహాశివరాత్రి పర్వదినం గురించి చేయవలసిన కార్యక్రమాలు భాగంగా రథోత్సవ పర్వదినాన భక్తులు, ప్రజలందరికీ చల్లని మజ్జిగ వితరణ చేయాలని తీర్మానం చేశారు. అనంతరం మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. మావత స్వచ్ఛంద సేవా సంస్థ పొదిలి వైస్ ప్రెసిడెంట్ పమిడిమర్రి శ్రీనివాసరావు ఇచ్చిన వాగ్దానం మేరకు రూ.25 వేల విరాళాన్ని అందజేశారు.

మాలో రౌడీలు ఎవ్వరూ లేరు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 23)

మాలో రౌడీలము ఎవ్వరం లేము. గూండాలం ఎవ్వరం లేము. చిన్నాన్నను చంపిన వాళ్ళం లేము. పక్కనోళ్లను చంపిన వాళ్ళం లేము. మమ్మల్ని చూసి ఎవరూ భయపడరు. భయపడాలని మేము కోరుకోవడం లేదని " రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో తాము ఎవరిని చూసి భయపడటం లేదని జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించడంపై మంత్రి వ్యాఖ్యానించారు. ఒంగోలులోని అప్టర్ రమేష్ హాస్పిటల్ నూతన బ్లాక్ ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికి రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని కల్లబొల్లి ప్రయత్నాలు చేశావంటూ జగన్పై మంత్రి స్వామి ధ్వజమెత్తారు. నీ పక్కనున్న వాళ్ళు మిర్చి బస్తాలను ఎత్తుకెళుతున్నారని రైతులు గగ్గోలు పెడితే నీకు వినిపించలేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని రైతులను ఆదుకునే విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి లేఖ రాయగా, సానుకూలంగా స్పందించిన విషయాన్ని మంత్రి స్వామి గుర్తు చేశారు. సాగర్ జలాల ద్వారా చివరి భూముల వరకు నీరు అందిస్తామని తెలిపారు.





ఇంటర్ పరీక్షల నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్యం వహించరాదు

కాలేజీల ప్రిన్సిపాల్ సంతకం కచ్చితంగా ఉండాలనే నిబంధన ఏమీ లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. హాల్ టికెట్లు మంజూరు చేయాలంటే పెండింగులో ఉన్న కాలేజీ, మెస్ ఫీజు చెల్లించాలని విద్యార్థులపైన ప్రైవేట్ కాలేజీలు ఒత్తిడి తెస్తే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. వాట్సప్ ద్వారాను విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఉచితముగా డౌన్లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.ఓ. సైమన్ విక్టర్, ఇంటర్మీడియట్ పరీక్షల స్పెషల్ ఆఫీసర్ ఐ.శ్రీనివాసరావు, ఎగ్జామ్స్ కంట్రోలర్ వివి సుబ్బారావు, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు ఆంజనేయులు, చంద్రశేఖర్, కోటేశ్వరరావు, స్వరూప రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉలవపాడు గ్రంథాలయంలో చదవడం మాకిష్టం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 23)

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవటం మాకు ఇష్టం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాఠశాలలో వారికి ఇచ్చిన హోంవర్కులో భాగంగా గ్రంథాలయంలో నచ్చిన జాతీయ నాయకుల జీవిత చరిత్ర గురించి చదివి రాసారు. గ్రంథాలయానికి విద్యార్థులు తప్పనిసరిగా వెళ్లి నీతి కథలు కానీ జాతీయ నాయకుల జీవిత చరిత్రలు కానీ ఏదో ఒక అంశం పై వ్యాసం వ్రాసి అక్కడ గ్రంథపాలకునితో ఆఫీస్ స్టాంప్ వేయించుకుని రావాలని విద్యార్థులకు చెప్పారు. ప్రతి ఆదివారం విద్యార్థులను గ్రంథాలయానికి పంపిస్తున్న శాంతి నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ బాపూజీకి గ్రంథపాలకుడు డి కోటేశ్వరరావు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ముస్లింల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రఫీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 23)

ముస్లింల అభివృద్ధి ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ముస్లింల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ రఫీ పేర్కొన్నారు. ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం సంఘం కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రఫీ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రావడంలో ముస్లిం సంక్షేమ సంఘం కీలక పాత్ర పోషించిందన్నారు. శ్రీకాకుళం నుండి, కుప్పం వరకు ఉన్న ముస్లింలను ఐక్యం చేసి కూటమి ప్రభుత్వం రావడానికి ఓట్లు వేయించడం జరిగింది అన్నారు. గత ప్రభుత్వ పాలనలో ముస్లింలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు అన్నారు. కేవలం సంక్షేమమే తప్ప అభివృద్ధి ఎక్కడ జరగలేదన్నారు. హిమములకు, మౌలాలకు గౌరవ వేతనం విడుదల చేసింది ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని తెలిపారు. కేంద్రంలో ప్రభుత్వాలు మారిన ప్రతిసారి వక్ఫ్ బోర్డు లో మార్పులు చేయడం సహజమన్నారు. రాష్ట్ర చైర్మన్లు, ప్రజల అభిప్రాయాలు ఎక్కువగా వచ్చినప్పుడు ఎక్కువ మార్పులు జరుగుతాయి అన్నారు. అభ్యంతరం ఉన్న నిబంధనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి వాటిని అడ్డుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. రంజాన్ మాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి ముస్లింల సమస్యలను తీసుకుపోవటం జరుగుతుందన్నారు. ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ రానున్న రంజాన్ పండుగకు కోట మీ ప్రభుత్వం రంజాన్ తోఫా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైసిపి పాలనలో ముస్లింలకు రంజాన్ తోఫా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కార్యక్రమంలో ముస్లిం సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం మండలం, ఒంగోలు మండలం ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షుల నియామకం జరిగింది.





ఆత్మకూరు అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 23)
నెల్లూరు జిల్లా ఆత్మకూరు లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు చంద్రశేఖర్ రెడ్డికి స్వామివారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సుబ్బారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, కిషన్, ఆత్మకూరు పట్టణ కౌన్సిలర్ మజ్జు బాబు తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి బ్రహ్మోత్సవాల పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి







(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 23)
పొదిలి పట్టణంలోని శ్రీ నిర్మా మహేశ్వరస్వామి దేవస్థానం శివరాత్రి బ్రహ్మోత్సవాల కరపత్రిక, వాల్ పోస్టర్‌ను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వగృహంలో ఆదివారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పలు సలహాలు, సూచనలు చేశారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అదే విధంగా తొలి సారిగా పొదిలి కోనేరులో తెప్పోత్సవం నిర్వహిణ పై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి సర్రా నారాయణరెడ్డి, శివాలయం నూతన చైర్మన్‌గా ఎన్నికైన ఒగ్గు వెంకటరామయ్య, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, టీడీపీ నాయకులు తానికొండ వెంకట్రావు, గొంట్ల రవికుమార్, ఆలయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మదర్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో
వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో దుప్పట్లు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 23)
కనిగిరి అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర కార్యాలయంలో కోట లక్ష్మీనరసింహ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు కోట వెంకటకృష్ణ ఆర్థిక సహాయంతో మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణం పరిధిలోని దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో వికలాంగులకు కోట లక్ష్మీ నరసమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాల మల్లికార్జునరావు మాట్లాడుతూ మదర్ సేవా సమితి వారు పేదల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. నిరంతరం నిరుపేదలకు ఇలానే వారి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన దివ్యాంగులకు అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి సత్రాల సముదాయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు,మదర్ సేవా సమితి అధ్యక్షులు ఎస్. ఎన్. రసూల్,బి.సీ ఐక్య వేదిక నియోజకవర్గం అధ్యక్షులు పల్లా మాలకొండేశ్వరరావు, కనిగిరి మున్సిపాలిటీ కో ఆప్షన్ నెంబర్ గూడూరి అబ్రహం లింకన్, ఆర్.ఎం.పి డాక్టర్ పచ్చవ వెంకట చంద్రశేఖర్, ఆర్యవైశ్య నాయకులు నాదెళ్ల నరసింహారావు, కోమటికుంట్ల బాబురావు ,చెరుకూరి వెంకట నారాయణ (ఎల్‌ఐసి) మాజీ ఏఎంసి డైరెక్టర్ బొట్టు శీను, దూదేకుల సంఘం నాయకులు పొద్దుటూరి బాజీ, షేక్ అబ్దుల్ సమద్, వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీరామలక్ష్మి, నియోజకవర్గ సెక్రటరీ మైనర్ బాబు, అంధుల సంఘం అధ్యక్షుడు పాలడుగు నాగేశ్వరరావు, వికలాంగుల నాయకులు శ్రీనివాసులు రెడ్డి, బిజ్జం వెంకటేశ్వర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



మనం పడేసే ప్రతి మెతుకు పేదల ఆకలి బతుకు
గుడ్ హెల్ప్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 23)
మనం పడేసే ప్రతి మెతుకు పేదల ఆకలి బ్రతుకని గుడ్ హెల్ప్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఒక శుభాకార్యంలో మిగిలిపోయిన ఆహార పదార్థాలను సేకరించి గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి ముక్కు కాశిరెడ్డి గిరిజన కాలనీలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నంను మనం వృథా చేయకూడదని మనకు మిగిలే ఆహారం ఇతరులకు జీవం పోస్తుందని వృథాగా మనం పడేసే ప్రతి మెతుకు ఒకరి జీవితానికి ఆయువు అవుతుందని అన్నారు.దయచేసి మీకు ఎంత ఆహారం అవసరమోతుందో అంతే ఆహారాన్ని మీరు వండుకొని ఒకవేళ మిగిలిపోతుంది అని తెలిస్తే మీకు దగ్గరలో ఉన్న ఎవరైతే ఆకలితో ఎదురుచూస్తున్నారో వారికి ఆహారాన్ని అందించాలని అన్నారు. ప్రతి మనిషి ఒకప్పుడు వేడుకలు జరిగినప్పుడు అవసరమైనంత మేరకే ఆహార పదార్థాలు వండి, సహపంక్తి భోజనాలు పెట్టే వారికి స్వయంగా వడ్డీస్తూ ఎవరికి ఎంత ఆహారం అవసరం ఉంటుందో అడిగి వడ్డించేవారని దాంతో అన్నం వృథా అయ్యేది కాదని, నేడు బఫె పద్ధతిలో భోజనాలు పెడుతున్నారని, దాని వలన ఆహార పదార్థాలు చాలా వృథా అవుతున్నాయని అన్నారు.ఆహార పదార్థాలు వ్యర్థం కారణంగా పరిసరాలు కలుషితమై రోగాలు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. అంతేగాక ఈ కుళ్ళిన ఆహార పదార్థాలు తినడం వల్ల అనేక పశువులు చనిపోతున్నాయని, ఆహారాన్ని వృథా చేయకూడదని పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆహార వృథా తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘాన్ని బలోపేతం చేస్తా
జిల్లా అధ్యక్షులు బాల బ్రహ్మాచారి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 23)
ప్రకాశం జిల్లాలో విశ్వబ్రాహ్మణ సంఘాన్ని బలోపేతం చేసి తద్వారా పేద విశ్వబ్రహ్మణుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వపరంగా ప్రయత్నం చేస్తానని నూతన విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు పత్తిపాటి బాల బ్రహ్మాచారి అన్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం వెలుగు ప్రతినిధితో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలను కలిసి ఆయా ప్రాంతాల్లో విశ్వబ్రాహ్మణుల సమస్యల పై చర్చిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో విశ్వబ్రాహ్మణులతో సమావేశం నిర్వహించి ఆయా ప్రాంతాలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులకు ఏ సమస్య వచ్చినా అక్కడకు వెళ్ళి వారికి అండగా ఉంటామన్నారు. విశ్వబ్రాహ్మణులందరినీ ఐక్యంగా ఒకే తాటి పై నిలిచేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. పార్టీలకు అతీతంగా విశ్వబ్రాహ్మణుల అభివృద్ధే తన ముందున్న ప్రణాళిక అన్నారు. విశ్వబ్రాహ్మణుల్లోని మెరిట్ పేద విద్యార్థులకు ఉన్నత విద్యకు ఆర్థిక సహకారం అందించేందుకు నూతన కమిటీ ఏర్పడిన తర్వాత చర్చిస్తామన్నారు. పేద విశ్వబ్రాహ్మణులందరికీ ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఇళ్ళ పట్టాలు ఇప్పించేందుకు ఎమ్మెల్యేల పై ఒత్తిడి తెస్తామన్నారు. కుల వృత్తి పరంగా ఏ సమస్య వచ్చినా వారి వద్దకు వెళ్ళి వారి సమస్య పరిష్కారమే లక్ష్యంగా నూతన కమిటీ పని చేస్తుందన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి మండలం రామగోవిందాపురంలో పుట్టినా ఒంగోలులో స్థిరపడ్డ తాను విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. విశ్వబ్రాహ్మణ సోదర, సోదరీమణులు తన పై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. నూతన కమిటీలో సంఘానికి ఎక్కువ సమయం కేటాయించే వారిని నియమించుకుని విశ్వబ్రాహ్మణుల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామన్నారు. జిల్లా అధ్యక్షుడిగా తాను ఎన్నికయ్యేందుకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు చేవూరి రామస్వామి, ప్రధాన కార్యదర్శి ఫిరంగి చంద్రశేఖర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి సలహాలు, సూచనలతో జిల్లాలో విశ్వబ్రాహ్మణుల శక్తిని చాటిచెప్తామన్నారు.



సర్వేపల్లిలో టీడీపీలోకి కొనసాగుతున్న చేరికలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 23)
వైసీపీని వీడి టీడీపీలో చేరారు తోటపల్లి గూడూరు మండలం పేడూరు ఉప సర్పంచ్ సంగారు సుజన, శివయ్య, దినేష్, రాజేశ్వరమ్మ, తదితర 70 కుటుంబాలు. సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, గూడూరు నారాయణ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వారికి ఆత్మీయ ఆహ్వానం పలికారు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. గత సార్వత్రిక ఎన్నికల్లో సోమిరెడ్డికి 450 ఓట్ల మెజార్టీ ఇచ్చిన పేడూరు పంచాయతీలో టీడీపీ మరింత బలోపేతమైందన్నారు. ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తూ సర్వేపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసుకుంటున్నామన్నారు. నిన్న చెముడుగుంట సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు కీలక నాయకులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ రోజు పేడూరు ఉప సర్పంచ్‌తో కలిసి 70 కుటుంబాలు చేరి వైసీపీని ఖాళీ చేశాయి. నాకు సొంతూరుతో సమానమైన పేడూరు అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీది ప్రత్యేక ముద్ర. గతంలోనే పేడూరు – చింతోపుల మధ్య తారు రోడ్డు నిర్మించామన్నారు. ఈ రోడ్డుతో రైతుల రాకపోకలకు మార్గం సుగమం కావడంతో పాటు భూముల విలువ భారీగా పెరిగిందన్నారు. కృష్ణారెడ్డిపాళెం నుంచి మాచర్లవారిపాళేనికి గతంలోనే రోడ్డు మంజూరు చేయగా వైసీపీ ప్రభుత్వంలో పక్కన పెట్టేశారు. ఆ రోడ్డు పనులను కూడా చేపడతామన్నారు. పేడూరు పంచాయతీ పరిధిలో రూ. 35 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణంతో పాటు తాగునీటి పథకాల పనులు చేస్తున్నామన్నారు. వరిపొలాల్లో చేపట్టిన బీపీసీఎల్ పైపులైను పనులతో పంట ధ్వంసం అవుతుండటంపై అభ్యంతరం తెలిపి పేడూరు రైతులకు అండగా నిలిచామన్నారు. ప్రస్తుతం పైపులైను పనులను ఆపడంతో పాటు బాధిత రైతులకు తమిళనాడులో పరిహారం ఇచ్చిన తరహాలోనే ఇక్కడ కూడా ఇవ్వాలని కోరామన్నారు.

ఉండేల వారి వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి
కనిగిరి జడ్పిటిసి, మండల పార్టీ అధ్యక్షులు మడతల కస్తూరిరెడ్డి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 23)



కనిగిరి టౌన్ లోని పవిత్ర కళ్యాణ మండపంలో జరిగిన ఉండేల శ్రీనివాసరెడ్డి, శ్రీదేవి కనిష్ఠ పుత్రిక డాక్టర్ యామిని, పంశీరెడ్డి ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ముక్కు కాశి రెడ్డి., మడతల కస్తూరి రెడ్డి .ఈ కార్యక్రమంలో పిసిపల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి, పోలక సిద్ధారెడ,వాటర్ ప్లాంట్ ఓబుల్ రెడ్డి,తమ్మనేని రామచంద్ర రెడ్డి, భోగాల మాలకొండ రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మిర్చి రైతు కళ్లల్లో గుంటూరు కారం కొట్టిన డబుల్ ఇంజన్ సర్కార్
ఏపీసీసీ అధికార ప్రతినిధి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సైదా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 23)
మిర్చి రైతుల కళ్ళల్లో గుంటూరు కారం కొట్టి వ్యాపారులు, ఎగుమతి దారుల కళ్ళల్లో ఆనంద భాష్పాలు అన్న చందంగా రైతులు, వ్యాపారులు ఎగుమతి దారులతో చంద్రబాబు భేటీ నాలుగు గంటల పాటు సుదీర్ఘ చర్చ. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉందనీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ సైదా తెలిపారు. ఎకరా మిర్చి పంట సాగుకు 3 లక్షల నుంచి 3.5 లక్షల రూపాయలు ఖర్చు అయ్యేదనీ,ఉత్పత్తి వ్యయం క్వింటాకు రూ. 15000 అయితే! ప్రభుత్వం మిర్చి క్వింటాల్‌కు రూ.11,781గా మద్దతు ధర నిర్ణయించడంలో ఆంతర్యమేమిటనీ ఇది రైతుల్ని దగా! చేయడమే!నని సైదా తీవ్రంగా విమర్శించారు. ఆరుగాలం కష్టించి పండించే రైతులకు చంద్రబాబు నిర్ణయం గోరు చుట్టు పై రోకలి పోటులా ఉందని, వందల కోట్లు ఖర్చుపెట్టి సినిమా తీసే నిర్మాతలకు 50 రూ టిక్కెట్ ను రూ.500లకు, రూ.100ల టికెట్‌ను రూ.1,000లకు పెంచి అమ్ముకునేందుకు, రోజుకి 6 నుండి 8 షోలు వేసుకునేందుకు అనుమతించే ప్రత్యేక రాయితీలు కల్పించేందుకు ముందుండే ప్రభుత్వం, తద్వారా వేల కోట్లు ఆదాయం పొందే సినీ నిర్మాతలకు ఊడిగం చేసే ప్రభుత్వ పెద్దలని, రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధంగా వ్యవహరించడం తగదనీ.గతంలో జగన్మోహన్ రెడ్డి ఆనాడు మార్కెట్లో మిర్చి క్వింటా రూ.15,000 ఉంటే ప్రభుత్వం క్వింటాకు కనీస మద్దతు ధర రూ.7,500 ప్రకటించినట్లు గా ఉంది మీ వ్యవహారనీ సైదా ఎద్దేవా చేశారు. మోడీ, చంద్రబాబు, జగన్ ముగ్గురు వ్యాపారులకు తొత్తులేనని, ఎన్డీఏ కూటమి, జగన్ పార్టీలు రైతులకు ద్రోహం చేసే పార్టీలని ఆయన అన్నారు. మిర్చి రైతులకు క్వింటా కనీస మద్దతు ధర రూ 26 వేల కు పెంచాలని. కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని, అలాగే పసుపు బోర్డు మాదిరిగానే, మిర్చి బోర్డ్ ఏర్పాటు చేయాలని, 10 వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరుతుందనీ ఆయన అన్నారు. సాగుబడి ఖర్చు, ఎరువులు, పురుగుమందుల ఖర్చు తగ్గించి, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని, దీని ద్వారా రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని సైదా తెలిపారు.

జనసేన పార్టీ, మెడికవర్, కార్తికేయ డెంటల్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 23)

గుర్రాల మడుగు సంఘం,16 డివిజన్ నెల్లూరు సిటీ, నెల్లూరు సిటీ 28 డివిజన్లో జనసేన పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే భాగంగా జిల్లా పర్యవేక్షకులు ఏపి టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ సూచనలతో గునుకుల కిషోర్ సతీమణి విజయలక్ష్మి ఆధ్వర్యంలో 16 డివిజన్, గుర్రాల మడుగు సంఘంలో మెడికల్ క్యాంపు నిర్వహించి ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్లో మెడికల్ క్యాంపు నిర్వహించేందుకు కృషి చేసిన గునుకుల విజయలక్ష్మి, పదహారో డివిజన్ నాయకులు నరహరి, వెంకటరమణ, డాక్టర్లకు, మెడికల్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. జనసేన పార్టీ సమస్యలను ప్రశ్నిస్తూ ప్రజలకు చేరువ అయింది. ఇప్పటివరకు అభివృద్ధిని ప్రశ్నించిన జనసేన పార్టీ ప్రజలకు సేవలను అభివృద్ధిని అందించడంలో ముందడుగు వేస్తుంది. నిన్న నాదెండ్ల మనోహర్ పౌర సరఫరాల మంత్రిగా విద్యార్థులకు అంగన్వాడీ కేంద్రాలకు ఉచిత మధ్యాహ్న భోజన పథకం కింద సన్న బియ్యం సరఫరా చేయిస్తూ నాణ్యమైన సరుకులు పౌరులకు అందే విధంగా జరిగిన కార్యక్రమానికి సహకరించిన మీడియా మిత్రులకు, అధికారులకు అభినందనలు తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర ప్రజల ప్రతి ఒక్కరికి 25 లక్షల రూపాయల బీమా వర్తింపజేసేటట్టు రానున్న ఆర్థిక సంవత్సరంలో బిల్లును ప్రవేశపెట్టనున్నారని, ప్రజా రంజకమైన సాగిస్తున్న పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రజల సంక్షేమమే ఆశయంగా పనిచేస్తున్న పవన్ కళ్యాణ్ పూర్తిగా కోలుకుని ప్రజాక్షేత్రం లో మరిన్ని సేవలు సాగించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా పర్యవేక్షకులు సీనియర్ నాయకులు మల్లికార్జున యాదవ్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్ రామిరెడ్డి, కార్యాలయంఇన్ చార్జ్ జమీర్,సిటీ పర్యవేక్షకులు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,వారి సతీమణి విజయలక్ష్మి, నెల్లూరు రూరల్ పర్యవేక్షకులు చంద్రశేఖర్ రెడ్డి,జనసేన నాయకులు మురళీకృష్ణ, కృష్ణ పెన్న జిల్లాల కోఆర్డినేటర్లు విజయలక్ష్మి,నాగరత్నం, హైమావతి,రేవతి, గజరాజు శాంతి కల,శాంభవి,జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి,డివిజన్ నాయకులు నరహరి, వెంకటరమణ, యాసిన్, అబీద్, శ్రీకాంత్, హుస్సేన్, వెంకీ, వసీం, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.





రైతుల భూములలో మార్కింగ్ చేయడం ఏమిటి?

కరేడులో బస్టాండ్ వద్ద రైతుల మానవహారం, నిరసన

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 23)

మండల పరిధిలోని కరేడు బస్టాండ్ వద్ద గల లక్ష్మీపతి దేవస్థానం దగ్గర గ్రామ ప్రజలు పాల్గొని ప్రభుత్వం వారు చాప కింద నీరు లాగా రైతుల భూములను భారత పెట్రోలియం వారికి, సోలార్ కంపెనీల వారికి కట్టబెట్టే విధంగా చర్యలు తీసుకుంటున్న సందర్భంగా రైతు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. భారత్ పెట్రోలియం వారు గతంలో మచిలీపట్నం దగ్గర ఫ్యాక్టరీ నిర్మాణానికి ఏర్పాట్లకు ప్రయత్నం చేయగా, అక్కడ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించడంతో ఉలవపాడు మండలంలోని సముద్ర తీర ప్రాంతం గ్రామాలను ఎందుకని మార్కింగ్లు వేస్తూ ప్రజలను భయాందోళన గురి చేయటం సరైనది కాదని, రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు స్పష్టమైన ప్రకటనలు లేకుండా రైతుల భూములలో ,గ్రామంలో మార్కింగ్ చేయటం ఏమిటని ప్రశ్నించారు. రైతులు భూములతో పాటు గ్రామాలు ఖాళీ చేయవలసి వస్తుందని భయాందోళనకు గురి చేయటం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం భూములు తీసుకొని పెద్ద పెద్ద కంపెనీకి అప్పగించి మా గొర్రెలు, బర్రెలు ,మేకలు ఏ విధంగా జీవిస్తాయని ప్రశ్నించారు. కొంతమంది రాజకీయ నాయకులు గతంలో తమ స్వలాభం కోసం ప్రభుత్వ భూములు ఎన్ని ఎకరాలు ఉన్నదని పట్టా భూములు. ఎన్ని ఎకరాలు ఉన్నాయని ఫారెస్ట్ భూములు ఎన్ని ఎకరాలు ఉన్నాయని ప్రభుత్వానికి నివేదికను గతంలోనే ఇచ్చి ఉండటం ఇప్పుడు ప్రజలు ఇబ్బందులు పడవలసి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు . ఈ సందర్భంగా కరేడు గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత ప్రయత్నం చేసినా తీవ్రంగా ప్రతిఘటిస్తామని అన్నారు. ప్రజల భూములు , గ్రామాలు ఖాళీ చేయాల్సి వస్తుందని భయపడే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే ప్రజల తిరుగుబాటు ముందు ప్రభుత్వాలు నిలబడలేదన్నారు. ప్రజల పక్షాన ఏ రాజకీయ పార్టీ వచ్చి మద్దతు ఇచ్చిన స్వాగతిస్తామని మా సమస్యలపై ప్రధానమంత్రి వరకు తీసుకు వెళ్ళే విధంగా రాజకీయ పార్టీలు వ్యవహరించాలని శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టా సుబ్బారెడ్డి, సుధాకర్ రెడ్డి, కొల్లి పెద్దకోటయ్య, మాజీ సర్పంచ్ కసుకుర్తి సుబ్బారావు, ఎనకల్ బ్రహ్మారెడ్డి, సవరం పెద్ద వెంకటరావు, భుజంగరావు ,కొమరగిరి శ్రీను, చిలక మాల కొండయ్య, పోటు కోటయ్య, కరేటి కోటేశ్వరరావు, భూమిరెడ్డి, రామిరెడ్డి, చింతం వెంకటరెడ్డి ,వాక రాజశేఖర్రెడ్డి, కంజుల జయరామిరెడ్డి, ఆదిమూలం వెంకటేశ్వర్లు, గుంపర్లపాటి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.








ముఖ్యమంత్రి చంద్రబాబుకు నెల్లూరులో ఘన స్వాగతం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 23)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నెల్లూరులో ఘన స్వాగతం లభించింది. ఆయన మధ్యాహ్నం 1గం.15 నిమిషాలకు నెల్లూరు రూరల్ మండలం కనుపర్తిపాడు జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన హెలిపాడ్కు చేరుకున్నారు. హెలిపాడ్ వద్ద రాష్ట్ర పురపాలక పట్టనాభివృద్ధి శాఖామంత్రి పొంగూరు నారాయణ, సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్,కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సూళ్ళూరుపేట ఎంఎల్ఏ నెలవల విజయశ్రీ, కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సివిల్ సప్లైస్ డైరెక్టర్ పట్టాభి రామిరెడ్డి, మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ ఎమ్మెల్యే కె విజయరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, జాయింట్ కలెక్టరు కె కార్తీక్, టీజీపీ స్పెషల్ కలెక్టర్ శీనా నాయక్, కావలి ఆర్డీవో వంశీ కృష్ణ, తదితరులు స్వాగతం పలికారు. అనంతరం నెల్లూరు విపిఆర్ కన్వెన్షన్ హాలులో జరిగిన బీదా రవి చంద్ర కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరై వధూ వరులను ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి 2 గంటల 18 నిమిషాలకు కనుపర్తి పాడు హెలిపాడ్ నుండి బయలు దేరి ఉండవల్లి వెళ్లారు. వీడ్కోలు పలికిన వారిలో మున్సిపల్ మంత్రి నారాయణ, సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, బీదా మస్తాన్రావు, ఎంఎల్ఏ సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త పెందుర్తి వెంకటేష్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ తదితరులు వీడ్కోలు పలికారు.









మార్చి 1న సూక్తి ముక్తావళిలో పొన్నూరు ప్రసంగం

షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 23)



ఆకాశవాణి మార్కాపురం కేంద్రం ద్వారా మార్చి 1వ తేదీ శనివారం ఉదయం 6:30 గంటలకు సూక్తి ముక్తావళి కార్యక్రమంలో తన ప్రసంగం ప్రసారం అవుతుందని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పొన్నూరు వేంకట శ్రీనివాసులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ధర్మ మార్గంలో ఎలా జీవించాలి, సత్యాన్ని పలకటం ద్వారా ఎలాంటి ప్రయోజనాలను పొందవచ్చు, అరిషడ్వర్గాలను ఎలా జయించాలి, పొదుపుని అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్తు ఎలా వెలుగుతుంది. జీవితంలో ఉన్న భయాలను ఎలా తొలగించుకోవాలి అనే సందేశాన్ని జగద్గురువు ఆదిశంకరులు రచించిన వివేక చూడామణి, భర్తృహరి సుభాషితాలు, సంస్కృత శ్లోకాలు, తెలుగు పద్యాలు ఆధారంగా సూక్తి ముక్తావళిలో తన ప్రసంగం సాగుతుందన్నారు. మార్చి మాసంలోని మొదటి నాలుగు శనివారాలలో ఉదయం 6.30 గంటలకు సూక్తి ముక్తావళిలో తన ప్రసంగం ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రేడియో కార్యక్రమాలను సెల్ ఫోన్లో కూడా వినవచ్చని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ కూడా మన్ కీబాత్ కార్యక్రమం ద్వారా రేడియోకు పూర్వ వైభవాన్ని తీసుకు వస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ మార్కాపురం రేడియో కార్యక్రమాలను విని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

ముస్కులర్ డిస్ట్రోహినూపథీ డిసీజ్ బాధితులకు సూర్య శ్రీ ట్రస్ట్ ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 23)

దర్శి నియోజకవర్గం పులిపాడులో నివసించే రాఘవేంద్ర, ఎస్తేరు రాణి వివాహం చేసుకుని జీవిస్తున్నారు. వారికి ముగ్గురు పిల్లలు పుట్టుకతో ముస్కులర్ డిస్ట్రోహినూపథీ డిసీజ్ అనే అరుదైన కండరాల వ్యాధితో బాధపడుతున్నారు. ఇది 1000 మందిలో ఒకరికి సక్రమిస్తుంది. అప్పటికి అప్పుచేసి రూ.20 లక్షలు ఖర్చు పెట్టి వైద్యం చేపించిన కూడా వ్యాధి నయం కాలేదు. వారి దగ్గర డబ్బులు మొత్తం అయిపోయి వైద్యానికి డబ్బులు లేని పరిస్థితిలో సూర్య శ్రీ ట్రస్ట్ కి సంప్రదించారు. స్పందించిన ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ షహనాజ్ ,ప్రవాస భారతీయుడు శ్రీనివాసులు పోకల సహకారంతో రూ.50 వేలు ఆదివారం ట్రస్టు కార్యాలయంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళి కృష్ణ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్దార్ షహనాజ్, తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కేంద్ర గ్రంధాలయంలో చదవటం మాకిష్టం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 23)

జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలులో చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి పిల్లలతో పుస్తక పఠనం చేశారు. అనంతరం జాలాది మోహన్ కవి, వ్యక్తిత్వ వికాసకులు, ఉపాధ్యాయులు పిల్లలతో నీతి కథలు సొంతంగా చెప్పించటం, చదివించడం జరిగింది. మంచిగా కథలు చెప్పిన వారికి, కథలు చదివిన వారికి ,చక్కని డ్రాయింగ్ వేసిన పిల్లలందరికి కూడా సూపర్ స్టార్ కృష్ణ కళా పరిషత్ తరపున మోహన్ పిల్లలకు డ్రాయింగ్ క్రాయన్స్ బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా వారికి పత్రికాముఖంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప గ్రంథపాలకురాలు మాట్లాడుతూ ఒక మంచి పుస్తకం వంద మంది మిత్రులతో సమానమని, పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదతో పాటు మానసికాభివృద్ధి జరుగుతుందని, చదవటం అనేది చురుకైన పఠనం ద్వారా మాత్రమే పెంపొందించుకొనే నైపుణ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, యస్ అనిల్ బాబు, పి ఇమ్మానుయేలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నా కృష్ణ చైతన్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మర్రిపూడి ఎంపీపీ వాకా



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 23)
మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్యను కలిసి శాలువాలు కప్పి పూలమాలలు వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, తదితరులు ఉన్నారు.

అన్నా కృష్ణ చైతన్య జన్మదిన వేడుకలు నిర్వహించిన వైసీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 23)
మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్నా వెంకట రాంబాబు తనయుడు, యువ నాయకులు అన్నా కృష్ణ చైతన్య జన్మదిన వేడుకలు వైకాపా నాయకులు పొదిలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నా కృష్ణ చైతన్య భారీ జన్మదిన కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఈ సందర్భంగా వైకాపా నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ సెక్రెటరీ సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, మాజీ పట్టణ కన్వీనర్ షేక్ రబ్బానీ భాష, మండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం ఫిరోజ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి, వైకాపా నాయకులు, పాల్గొన్నారు.

ఆదరణ కరువైన వృద్ధ మహిళ అంత్యక్రియలకు మానవత సాయం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 23)
పొదిలి నగర పంచాయితీలోని జగనన్న కాలనిలో నివాసం వుండే షేక్ చాంద్ బి ఈ నెల ఏడవ తేదీన అయినవారు ఆదరించక పోవడంతో అనారోగ్య కారణాలతో వీధిలో స్పృహ కోల్పోయి రోడ్డున పడిపోయింది. వెంటనే స్పందించిన పొదిలి మానవత శాఖ వారు ఆమెను ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించి చికిత్స అందించారు. అయితే ఆమె ఆరోగ్యం పూర్తిగా క్షీణించగా ఆదివారం స్వర్గస్తులైనారు. విషయం వారి చెల్లెలు ద్వారా తెలుసుకున్న మానవత బృందం మానవత సంస్థలోని దాతల సహకారంతో అంత్యక్రియలకు ఇచ్చే రూ.5,000 రూపాయలకు అదనంగా సంస్థ సభ్యులు, చిన్ననాటి స్నేహితుల బృందం సభ్యులు షేక్ రసూల్, యాసిన్, షబ్బీర్, మాలిన్‌లు మరో రూ.2,000లు అందించగా, మానవత జిల్లా కార్యదర్శి కే యల్లమందారెడ్డి, పొదిలి మండల కార్యదర్శి బండి అశోక్‌లు వారి గృహానికి వెళ్లి ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి, ఆమె కుటుంబీకులకు అంత్యక్రియల నిమిత్తం రూ.7,000లను అందించి కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

వివాహ వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 23)
టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్-జ్యోతి కుమారుడు గోకుల్ రిష్వంత్ వివాహం నెల్లూరు వీపీఆర్ కన్వెన్షన్‌లో జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి సీఎం,మంత్రులతో కలిసి వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి. ఆయనతో పాటు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ ,సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి మోడల్ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో

అనుమతులు లేకుండా విధులకు డుమ్మా కొడుతున్న ప్రిన్సిపల్ పై ఆగ్రహం
మధ్యాహ్న భోజనం బాగుండడం లేదని డీఈఓకు ఫిర్యాదు చేసిన విద్యార్థులు
పాఠశాలలో జరుగుతున్న పరిణామాలను డీఈఓకు వివరించిన ఎస్ఎంసి కమిటీ

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 23)
కనిగిరి ఏపీ మోడల్ స్కూల్‌ను ఆదివారం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రిన్సిపల్ ఛాంబర్‌లో రికార్డులను పరిశీలించారు. సిబ్బంది హాజరును పరిశీలించారు. ప్రిన్సిపల్ అనుమతులు లేకుండా విధులకు డుమ్మా కొడతున్నట్లు గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో జరుగుతున్న పరిణామాలను డీఈవో దృష్టికి ఎస్ఎంసి కమిటీ చైర్మన్ పి.మోహన్, మాజీ చైర్మన్ గోపిశెట్టి బాల చెన్నారావులు వినతి పత్రం ద్వారా తీసుకువచ్చారు. డిసెంబర్ నెలలో నూతన ప్రిన్సిపాల్‌గా నియమితులైన పద్మావతి విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని అడిగితే సమావేశాలకు వెళ్తున్నానని చెబుతున్నారని తెలిపారు. ప్రిన్సిపల్ సక్రమంగా రాకపోవడంతో నాన్ టీచింగ్ స్టాఫ్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని డీఈవోకు తెలిపారు. ఇంటర్, పదో తరగతి విద్యార్థులు ఇప్పటికీ మూడు దఫాలుగా కొట్లాడుకోవడం జరిగిందని, ఒక విద్యార్థికి చేయి విరగడం జరిగిందని వివరించారు. ఎనిమిదో తరగతి బాలిక వాటర్ బాటిల్‌లో కొద్ది రోజుల క్రితం మగ విద్యార్థులు యూరిన్ పోసారని క్రమశిక్షణ లోపించిందని తెలిపారు. మధ్యాహ్న భోజనం నిర్వాహకులు సక్రమంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందించడం లేదని తెలిపారు. డిఇఓ విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం బాగాలేదని డీఈఓ కు విద్యార్థులు తెలిపారు. పాఠశాలలో అపరిశుభ్ర వాతావరణం నెలకొనటం చూసి డీఈవో మండిపడ్డారు. వసతి గృహంలో ఈరోజు మెనూ ఎందుకు అమలు చేయలేదని వార్డెన్, కుకింగ్ వారిని ప్రశ్నించారు. చక్కగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలను అలంకరించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ప్రిన్సిపల్ విధులు నిర్వహణలో అలసత్వంపై ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట ఒంగోలు, మార్కాపురం డిప్యూటీ డిఈఓలు ఏ చంద్రమౌలేశ్వర్, ఆర్ శామ్యూల్ జాన్, ఎంఈఓలు యూవి నారాయణరెడ్డి, జి సంజీవ్, డి రామిరెడ్డి, ఆర్ శ్రీనివాసులు, బి నరసింహారావు, రంగయ్య, ఆర్ కొండారెడ్డి, ఎం శ్రీనివాసరెడ్డి ఉన్నారు.









మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 23)
పామూరు మండలం పడమర కట్ట కింద పల్లిలో శ్రీ శ్యామల కామాక్షి సమేత మల్లేశ్వర స్వామి వారి 48వ కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను కనిగిరి వికలాంగులకు వేదిక కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ మంగళవారం నుండి 27వ తేదీ గురువారం వరకు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి పూజా కార్యక్రమాలు కల్చరల్ ప్రోగ్రామ్స్ జరుగుతాయని భక్తులందరూ ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి సత్రాల సముదాయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, బ్రాహ్మణ హక్కుల వేదిక అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు, మదర్ సేవా సమితి అధ్యక్షులు ఎస్. ఎన్. రసూల్,బీ.సీ ఐక్య వేదిక నియోజకవర్గం అధ్యక్షులు పల్లా మాలకొండేశ్వరరావు, కనిగిరి మున్సిపాలిటీ కో ఆప్షన్ నెంబర్ గూడూరి అబ్రహం లింకన్, ఆర్.ఎం.పి డాక్టర్ పచ్చవ వెంకట చంద్రశేఖర్, ఆర్యవైశ్య నాయకులు నాదెళ్ల నరసింహారావు, కోమటికుంట్ల బాబురావు ,చెరుకూరి వెంకట నారాయణ (ఎల్.ఐ.సి) మాజీ ఏఎంసి డైరెక్టర్ బొట్టు శీను, దూదేకుల సంఘం నాయకులు పొద్దుటూరి బాజీ,షేక్ అబ్దుల్ సమద్, వికలాంగుల హక్కుల వేదిక మహిళా అధ్యక్షురాలు శ్రీరామలక్ష్మి, నియోజకవర్గ సెక్రటరీ మైనర్ బాబు, అందుల సంఘం అధ్యక్షుడు పాలడుగు నాగేశ్వరరావు, వికలాంగుల నాయకులు శ్రీనివాసులు రెడ్డి, బిజ్జం వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు నూతన గ్రౌండ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా

కందుకూరు ప్రీమియం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 23)
కందుకూరు పట్టణంలో క్రికెట్ క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా మైదానాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలో ఆదివారం ఉదయం కందుకూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా నిర్వాహకులు మస్తాన్, చిరంజీవి, రియాజ్, నాగరాజు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభానికి విచ్చేసిన కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావుకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటమి సమానంగా తీసుకోవాలని పేర్కొన్నారు.. క్రీడా కార్యక్రమాల నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఈ టోర్నమెంట్‌లో ఏటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో టోర్నమెంట్ విజయవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా రూ.1,00,000, రెండో బహుమతిగా రూ.50,000 విజేతలకి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్ గొంది నర్సింగరావు, షేక్ సలాం మరి, ఇతర నాయకులు పాల్గొన్నారు.









ప్రజా వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

అస్టర్ రమేష్ హాస్పిటల్స్‌లో

బర్త్ అండ్ బియాండ్ బ్లాక్ ప్రారంభించిన మంత్రి డోలా

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు అస్టర్ రమేష్ హాస్పిటల్స్ వైద్య పరికరాల దానం అభినందనీయం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 23)

స్థానిక అస్టర్ రమేష్ హాస్పిటల్‌లో నూతనంగా నిర్మించిన బర్త్ అండ్ బియాండ్ బ్లాక్‌ను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ హాస్పిటల్ లో 150 బెడ్ల నుండి మరో 100 బెడ్లు అదనంగా పెంచడం అభినందనీయమన్నారు. కార్డియాటిక్ సేవలతో పాటు, కార్పొరేట్ సేవలు కూడా అందిస్తున్నందుకు అస్టర్ రమేష్ హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. గుంటూరు, విజయవాడ, ఒంగోలు హాస్పిటల్స్ ను అను సన్యాసం చేసుకొని టెలిమెడిసిన్, టెలి యాంజియో, వంటి ఆధునిక టెక్నాలజీని ప్రవేశపెట్టి, రోగులకు వేగవంతమైన సమగ్ర సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఇప్పటికీ జిల్లాలోని చాలా గ్రామీణ ప్రాంతాలలో మూడవ విశ్వాసాలు నెలకొని ఉన్నాయన్నారు. వారిలో వైద్యంపై అవగాహన కల్పించేందుకు హాస్పిటల్ యాజమాన్యం సహకారం అందించాలని సూచించారు. గోల్డెన్ అవర్ గురించి ప్రతి ఒక్కరికి అవకతమయ్యేలా ప్రచారం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ వైద్యశాలలకు వైద్య పరికరాలు అస్టర్ రమేష్ హాస్పిటల్స్ అందించడం అభినందనీయమన్నారు. చంద్రబాబు నాయుడు కలలు కన్న స్వర్ణాంధ్ర, పరిశు భరాంధ్రతో పాటుగా ఆరోగ్య ఆంధ్ర నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. జనాభా నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆర్గాన్ ట్రాన్స్ప్లాంటేషన్ వైద్య సేవలు అందించే స్థాయికి హాస్పిటల్ అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. అస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఎండి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ జిల్లాలో అత్యుత్తమ మల్టీ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో అస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఒంగోలులోని సంఘమిత్ర హాస్పిటల్ ను తీసుకొని గత 8ఏళ్లుగా విజయవంతంగా నడిపిస్తుంది అన్నారు. హాస్పిటల్లో అనుభవమైన వైద్య నిపుణులు సేవలందిస్తున్నారన్నారు. ప్రజల అభీష్టాన్ని దృష్టిలో ఉంచుకొని, ఎకానమీ మరియు ఆరోగ్యశ్రీ స్కీం లబ్ధిదారులకు కూడా అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందించేందుకు ఈపాటికి ఉన్న 150 పడకల హాస్పిటల్ అదనంగా మరో 100 పడకలతో విస్తరించాలని తెలిపారు. 1980లో ఆంధ్రప్రదేశ్లో విజయవాడలో మొదటిసారి కార్డియాక్ సెంటర్ ను స్థాపించడం ద్వారా రమేష్ హాస్పిటల్స్ తన ప్రయాణాన్ని ప్రారంభించిందన్నారు. వైద్యం చెప్పు నువ్వుల, వ్యాధి నిర్ధారణ పరికరాల లభ్యత తక్కువగా ఉన్న సమయం నుండి వైద్య విద్యార్థులకు మెడికల్ ట్రైనింగ్, అత్యంత ఖరీదైన వ్యాధి నిర్ధారణ పరికరాలు దిగుమతి చేసుకోవడం ద్వారా ఆధునిక వైద్య సేవలు అందించే స్థాయికి ఎదిగింది అన్నారు. నేటికీ రాష్ట్రంలో గుండె నొప్పికి, గ్యాస్ వ్యాధులకు మధ్య ఉన్న తేడాలు గుర్తించలేక చని పోతున్న వారు కూడా ఉన్నారన్నారు. సమాజంలో గుండె వ్యాధులపై అవగాహన తక్కువగా ఉండేది అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు గుండెపోటుకు మొదటి గంట అమూల్యం అనే ప్రచారం కార్యక్రమాన్ని రమేష్ హాస్పిటల్స్ చేపట్టిందన్నారు. రమేష్ హాస్పిటల్స్ వైద్య విద్యలో రాష్ట్రంలోని అక్రమంగా అగ్రగామిగా ఎదిగిందన్నారు. డిప్లమో కోర్సులు, డి ఎన్ బి, డాక్టర్ ఎన్.బి సూపర్ స్పెషాలిటీ కోర్సులు అందించడంతోపాటు, వివిధ రాష్ట్రాల నుండి 100 మందికి పైగా వైద్య విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. జిల్లా ప్రజలు అస్టర్ రమేష్ హాస్పిటల్స్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రమేష్ హాస్పిటల్స్ చైర్మన్ రామ్మోహన్ రావు, ఒంగోలు నగర మున్సిపల్ కమిషనర్ కే వెంకటేశ్వరరావు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ టి వెంకటేశ్వర్లు, ఏపీడిటిఐ కన్వీనర్ కొసరాజు శ్రీధర్, స్ట్రాటజిక్ అడ్వైజర్ మధు స్మిత పోతినేని, రీజనల్ సీఈఓ దేవానంద్, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ మమతా రాయపాటి, డాక్టర్ లావణ్య, డాక్టర్ కళ్యాణ్ , మండవ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





వెలుగొండ ప్రాజెక్టుకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.4 వేల కోట్లు కేటాయించాలి

మార్కాపురం కేంద్రంగా పశ్చిమ ప్రకాశం జిల్లా ఏర్పాటు చేయాలి
అసంపూర్తిగా మిగిలిన మార్కాపురం మెడికల్ కళాశాలను
రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పూర్తి చేయాలి
రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా డిమాండ్


(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 23)

ఈ నెల 28వ తేదీ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో వెలుగొండ ప్రాజెక్టుకు నాలుగు వేల కోట్ల రూపాయలు కేటాయింపులు చేయాలని, మార్కాపురం కేంద్రంగా పశ్చిమ ప్రకాశం జిల్లా ఏర్పాటు చేయాలని, 70 శాతం నిర్మాణం పూర్తయిన మార్కాపురం మెడికల్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పూర్తి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు పాత్రికేయులతో మాట్లాడుతూ అన్నారు. గత 3 దశాబ్దాలుగా నత్త నడకన సాగుతున్న వెలుగొండ ప్రాజెక్టు పనులు ప్రాజెక్టు నిర్మాణానికి భూములు ఇచ్చిన నిర్వాసితులు 7,862 మందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద దాదాపు 900 కోట్లు చెల్లించాల్సి ఉందని, వెనుకబడ్డ పశ్చిమ ప్రకాశం అభివృద్ధికి బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలనీ సైదా కోరారు. మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణం ఇప్పటికే 70% పూర్తయిందని, మిగిలిన 30 శాతం పనులను రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పూర్తి చేయాలని, పి4 పథకం కింద పూర్తి చేస్తా అంటే కుదరదని, దీని వల్ల పేదలకు వైద్య సేవలు అందని ద్రాక్ష అవుతుందాని ఆయన అన్నారు. జిల్లాలో లక్ష కుటుంబాలకు ఆర్థికంగా బాసటగా నిలిచే మూత బడ్డ జిల్లా పాల కేంద్రాన్ని తెరిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా కోరారు.

శివభక్తులకు అల్పాహారం అందజేసిన ఎమ్మెల్యే తాటిపర్తి

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 23)

మండలంలోని రాజంపల్లి గ్రామంలో శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్తున్న శివ భక్తులకు పెద్దారవీడు మండలం మాజీ ఎంపీపీ చిన్న కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే చంద్రశేఖర్ మాట్లాడుతూ శివరాత్రి పండుగ సందర్భంగా కాలినడకతో శ్రీశైలం వెళ్తున్న శివ భక్తులకు అల్పాహారం అందించడం చాలా సంతోషకరంగా ఉందని అభినందించారు. ముందుగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ని మాజీ ఎంపీపీ ఏరువా చిన్న కోటిరెడ్డి దుశ్శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సేనారెడ్డి, సర్పంచ్, మండల ఉపాధ్యక్షులు తోకల ఆవుల యాదవ్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు శివకృష్ణరెడ్డి, ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ రామాంజనేయరెడ్డి, ఎస్‌కే బుజ్జి, నాయకులు సత్యనారాయణరెడ్డి, శివారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ముగిసిన గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 23)

జిల్లాలో ఆదివారం జరిగిన గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ పరీక్షల కోసం ఒంగోలు నగర, శివారులోని ఐదు ప్రాంతాలలో ఏడు కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పటిష్ట భద్రత మధ్య క్షుణ్ణంగా తనిఖీ చేశాకే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. క్విజ్, రైస్, పేస్ కాలేజీ సెంటర్లను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తనిఖీ చేశారు. నాగార్జున, హర్షిణి, క్విజ్, పేస్, రైజ్ కాలేజీ సెంటర్లను జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ తనిఖీ చేశారు. అభ్యర్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ స్వయంగా ఆయా కేంద్రాలలో భద్రతను పరిశీలించారు. ఏ.ఎస్.పి, డి.ఎస్.పీ.లు కూడా భద్రత విధులను పర్యవేక్షించారు. ఉదయం, మధ్యాహ్నం రెండుపూటలా ఈ పరీక్షలు జరిగాయి. మొత్తం 4544 మంది అభ్యర్థులకుగాను ఉదయం 3968 (87.32%) మంది, మధ్యాహ్నం 3965 (87.25%) మంది పరీక్షలకు హాజరయ్యారు.

శేషవాహనం పై అర్ధనారీశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 23)

పొదిలిలోని శ్రీ పార్వతీదేవి సమేత నిర్మమహేశ్వరస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం రాత్రి స్వామి వారు శేషవాహనం పై అర్ధనారీశ్వరి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ధర్మకర్తలు, ఉభయదాతలు చీమలమర్రి నరసింహారావు, ఫణికుమార్, రాధాకృష్ణమూర్తి, శ్రీనివాసరావు, పి. పురుషోత్తమరావు, పి.ఎస్.ఆర్.కె ప్రసాద్ కుటుంబసభ్యులను మేళతాళాలతో దేవాలయానికి ఆహ్వానించారు. ఉభయదాతలు, బంధువులతో ఆగమ నిర్వహకులు దరిశ వెంకటరామ్మూర్తి, సుధాకర్, ఎం సుబ్బనరసయ్య, కె బాలకృష్ణ, మంత్రపుష్పార్చన, పూజలు జరిపించారు. అనంతరం స్వామి వారిని భక్తుల దర్శనం కోసం గ్రామంలో ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సేవకులు ఒగ్గు వెంకటరామయ్య, ఆలయ ఈఓ నర్రా నారాయణరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

బర్డ్ ఫ్లూ లక్షణాలు లేవు చికెన్, గుడ్లు బాగా ఉడికించుకొని తినవచ్చు డాక్టర్ ఎం వరలక్ష్మి వెల్లడి



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట, ఫిబ్రవరి 23)

సూళ్లూరుపేట, తడ మండలాల పరిధిలో బర్డ్ ఫ్లూ లక్షణాలు ఎక్కడ లేవని సహాయ సంచాలకులు వెటరినరీ హాస్పిటల్ డాక్టర్ యమ్. వరలక్ష్మి తెలిపారు. సూళ్లూరుపేట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌తో కలసి అట్టకానితిప్ప కుదిరి పంచాయతీలో గల నరసింహుని చెరువు, సార్ రోడ్డుకు ఇరువైపుల పరిశీలించడం జరిగిందని తెలిపారు. తడ మండలం నందు బివిపాలెం, కారిజాత, మర్రిచెట్టు, పరిసర ప్రాంతాలు పరిశీలించడం జరిగిందని ఎక్కడ కూడా బర్డ్ ఫ్లూ లక్షణాలు కనబడలేదని తెలిపారు. సూళ్లూరుపేట మున్సిపాలిటీ లో మరియు తడ మండల పరిధిలో షాప్ ల వద్ద ఉన్న కోళ్లకు గాని, ఇంటి వద్ద పెంచుకునే కోళ్లకు గాని బాతులకు గాని బర్డ్ ఫ్లూ లక్షణాలు కనబడలేదని తెలిపారు. తడ సూళ్లూరుపేట పరిధిలో ఇంటి వద్ద పెంచుకునే కోళ్లకు గాని, మీకు ఎక్కడైనా పదుల సంఖ్యలో కోళ్లు చనిపోయినట్టు తెలిస్తే మాకు తెలియపరచగలరని తెలిపారు. సూళ్లూరుపేట తడ మండలాలలోని ప్రజలు చికెన్ను, గుడ్లు ఎటువంటి సందేహం లేకుండా బాగా ఉడికించి తినవచ్చని తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com